

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 140 ఎడిటర్ : జి.రాజేష్ శనివారం 15 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## పోలవరం సివిల్ వర్క్స్ 90 శాతం పూర్తయ్యాయి

- వెలిగొండ నిర్వాసితులకు నెలాఖరులోగా 600కోట్లు ఇస్తాం
- విశాఖలో డేటాసెంటర్లకు 3 టిఎంసిల గోదావరి జలాలు
- 36 ప్రాజెక్టుల నెలవారీ వర్క్ ప్రోగ్రెస్ ఇవ్వాలని సిఎం ఆదేశించారు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు


2లో

## ఏపీ డ్వాక్రా సభ్యులకు పీఎంఎఫ్ఎంఇ

# స్త్రీనిధి సరికొత్త పథకం

- ఆహార శుద్ధి రంగంలో సరికొత్త అవకాశాలు
- రు. 3 లక్షల వరకు యూనిట్ వ్యయంతో యూనిట్ ఏర్పాటు
- స్త్రీనిధి రుణంతో పీఎంఎఫ్ఎంఇ సబ్సిడీ
- డ్వాక్రా సభ్యులు కూలి స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

డ్వాక్రా మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్ది... వారు ఉద్యోగం కోరుకునే స్థాయి నుంచి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకాన్ని స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌తో అనుసంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో అర్హత కలిగిన డ్వాక్రా మహిళలు రు. 3 లక్షల వరకు

మిగతా 2లో



# కృష్ణా డెల్టా అన్నదాతల ఆగ్రహం

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరులో రాస్తారోకో
- సాగునీరు విడుదల చేయకపోవడంపై వరి నారుతో రైతులు నిరసన
- భూములు బీళ్ళు - కృష్ణా డెల్టా రైతులకు కన్నీళ్లు..

మిగతా 2లో



ఏలూరు ఐఎన్‌బిటైమ్స్

కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ లో శుక్రవారం సాగునీటి కోసం రాస్తారోకో చేపట్టారు. ముందుగా వరి నారుతో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందించాలని, పంటల సాగుకు అవకాశం కల్పించాలని, రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు

## అగ్నిమాపక శాఖకు అధునాతన వాహనాలు

-రూ.40 కోట్లతో 58 ఫైర్ ఫైటింగ్ వాహనాలు

-ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా 2లో పేజిలో



## ఏపీలో ప్రతి రోజూ 7000 టన్నుల చెత్త



మున్సిపాలిటీల్లో చెత్త తొలగింపునకు కృషి పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి

## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు



- పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

# పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత


మిగతా 2లో

- వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్లకు నీటి సీటీ సరఫరాపై దుష్ప్రచారం
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం

## శాసన మండలి, శాసన సభ సమావేశాల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

-పెండింగ్ ప్రశ్నలకు సత్వరమే సమాధానాలు అందించాలి

-సభ్యుల మెడికల్ బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలి

-సభ్యుల పింఛను పెంపు ప్రతిపాదనలను త్వరితగతిన పరిష్కరించాలి

-సభా హామీల అమలుకు పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలి

-డిజిటల్ పాస్‌ల స్కానింగ్ అనంతరమే సభా ప్రాంగణాల్లోకి అనుమతి

-శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేను రాజు, శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చింతకాయల


2లో

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ శాసన మండలి, శాసన సభ సమావేశాలను ప్రశాంతంగా, సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని శాసన మండలి అధ్యక్షులు

# పోలవరం సివిల్ వర్క్స్ 90 శాతం పూర్తయ్యాయి

అమరావతి, భీమోదయం: పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు లతో పాటు మొత్తం 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు, ఐడిసి లిఫ్ట్ స్కీం, వంటి అంశాలతో పాటు, ఎల్ నినో వంటి సందర్భంలో త్రాగునీటి అవసరాల నిమిత్తం ఏ రకంగా ప్రణాళిక తీసుకుంటున్నాం అనే అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్షా సమావేశంలో చర్చించడం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అమరావతి సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ

పోలవరం ప్రాజెక్టు సివిల్ వర్క్స్ 90% పూర్తయ్యాయని, భూసేకరణ 94% పూర్తిచేశామని,అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులకు తరలింపు 52% పూర్తయిందని, ఇలా మొత్తం పోలవరం ప్రాజెక్టు ఇప్పటి వరకు 77% పూర్తి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మిగిలిన బ్యాలెన్స్ పనులు కూడా త్వరితగతిన, అంటే ఇచ్చినటువంటి షెడ్యూల్ ప్రకారమే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో ముఖ్యంగా ఆర్ అండ్ ఆర్, అదేవిధంగా భూసేకరణకు సంబంధించి, కాలనీలకు సంబంధించిన పనులు డిసెంబర్ నాటికి పూర్తయ్యే విధంగా అంటే ప్రాజెక్టును ప్రారంభించడానికి ఆరు నెలలు ముందుగానే ఒక షెడ్యూల్ ని కూడా రూపొందించుకుని, ఆ షెడ్యూల్ ప్రకారం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ, కాలనీలు పూర్తి కావాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు.

అదేవిధంగా పోలవరం అనేది ఒక ఇరిగేషన్ ప్రాజెక్టుగానే కాదు, భవిష్యత్తులో ఒక టూరిజం హబ్ గా కూడా చేసేవిధంగా 10,000 ఎకరాలతో రేడియల్ సర్వే చేసి, అభివృద్ధి చేయడంతో పాటు, పోలవరం స్పిల్ వే కి సంబంధించి బ్యూటిఫికేషన్, అదేవిధంగా కనెక్టివిటీ బ్రిడ్జ్ ని కూడా ఐకానిక్ మోడల్ లో తయారు చేసుకోవడం, హైవేస్ కనెక్టివిటీ గాని, పోలవరం ప్రాజెక్ట్ నుంచి భద్రాచలం వరకు కూడా రివర్ బేస్డ్ టూరిజాన్ని అభివృద్ధి వంటి అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.

## అగ్నిమాపక శాఖకు అధునాతన వాహనాలు

అమరావతి, అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపకశాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన సుమారు రూ.40 కోట్ల విలువైన 58 అగ్నిమాపక వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో ఫైర్ సేఫ్టీ వాహనాలకు సీఎం జెండా ఊపారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆ వాహనాల ప్రత్యేకతలను సీఎంకు వివరించారు. అలాగే గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడేలా ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకుని తక్షణమే అగ్నిమాపక సేవలు అందించేలా రూ.18.68 కోట్ల విలువైన 25 అధునాతన అగ్నిమాపక వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. పెద్ద అగ్నిప్రమాదాల సమయంలో నిరంతర నీటి సరఫరాకు ఉపయోగపడేలా రూ.14.79 కోట్ల విలువైన 20 వాటర్ బౌజర్లను సిద్ధంగా ఉంచుకున్నామని సీఎంకు అధికారులు చెప్పారు. ఒక్కో వాటర్ బౌజర్ 14 వేల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయని... పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో మంటలను అదుపు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఇరుకైన, రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకునేలా రూ.6.37 కోట్ల విలువైన 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటింగ్ వాహనాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా ఆధునిక వాహనాలు, పరికరాలను సమకూరుస్తున్నాం. తొలిదశలో రూ.33 కోట్ల వ్యయంతో 65 అగ్నిమాపక వాహనాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. రెండో దశలో రూ.40 కోట్లతో 58 వాహనాలను ఇప్పుడే ప్రారంభించుకున్నాం. ఇక త్వరలో మూడో దశలోనూ మరిన్ని అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. వీటితో పాటు ఫైర్ స్టేషన్లలో మౌలిక వసతులపైనా ప్రత్యేక దృష్టి సారించాం. రాష్ట్రంలో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాల నిర్మాణం జరుగుతుండగా, ఒక్కో భవనానికి రూ.2.25 కోట్ల చొప్పున ఖర్చు పెడుతున్నాం. వీటిలో ఆరు భవనాల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఫైర్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక సేవల మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు



హైదరాబాద్,ఆగస్ట్14కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూడా అదే గౌరవం ఇస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడదని హితవు పలికారు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళుతుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళ్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్ల ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

# కృష్ణా డెల్టా అన్నదాతల ఆగ్రహం

జిల్లా పరిధిలో ఏలూరు, పెదపాడు, దెందులూరు మండలాల్లోని 58వేల ఎకరాల కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం,ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత 20 రోజులుగా రైతులు రోడ్లెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఎకరాకు రూ.10 వేలు నుండి రూ.15 వరకు అప్పులు చేసి వరి నారుమళ్ళు, కొన్ని చోట్ల నాట్లు వేసారని చెప్పారు. అత్యధిక మంది సాగుదారులు కౌలు రైతులు, పేద రైతులేనన్నారు. కృష్ణా డెల్టాకు సాగునీరు ఇవ్వకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో గోదావరి నీళ్లను తేలప్రోలు వరకు కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లను అందించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. పట్టిసీమ నీళ్లను కృష్ణా డెల్టాకు ఇస్తున్నామని ముఖ్యమంత్రి సైతం ప్రకటిస్తున్నారని,కె.ఈ కెనాల్ కు నీరు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు మండలం పరిధిలోని 10 వేల ఎకరాల కృష్ణా ఆయకట్టుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గోదావరి కాలువపై ఏలూరు తూర్పు లాకులు వద్ద మోటార్లు పెట్టి నీరు తోడి సాగునీరు అందించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు వేసిన వరి నారుమళ్ళు, నాట్లు వేసిన చేలను కాపాడాలని, వరి సాగుకు అవకాశం కల్పించాలన్నారు. గోదావరి, కృష్ణా ప్రధాన కాలువల్లో నీరు పారుదల లేకపోవడం యుద్ధ ప్రాతిపదికన కాలువలు బాగు చేసే పనులు చేయించాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని కోరారు. సాగునీరు ఇచ్చేవరకు రైతుల పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.



# ఏపీలో ప్రతి రోజూ 7000 టన్నుల చెత్త

రాజమండ్రి,ఆగస్ట్14 ఏపీలో ప్రతి రోజూ 7000 టన్నుల చెత్త వస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం రాజమండ్రి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత చెత్త ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసిందని మండిపడ్డారు. చెత్త పన్ను వేసినా లక్షల టన్నుల చెత్త వదిలేసి వెళ్లిపోయిందన్నారు. మున్సిపాలిటీల్లో మిగిలిన మొత్తం 70 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ నాటికి పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2014-19 లో 10 వేస్ట్ టు ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని.. గత ముఖ్యమంత్రికి అవగాహన లేక వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లను రద్దు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, పెద్దాపురంలో ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. పెద్దాపురంలో వేస్ట్ టు ఎనర్జీ ఎ÷-లాంట్ పూర్తి కాగానే రాజమహేంద్రవరంలో వచ్చే చెత్తను అక్కడికి తరలిస్తామన్నారు. ఈలోగా వ్యర్థాల నిర్వహణ కోసం 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ చేస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఈ ఎ÷-లాంట్‌లు పూర్తి చేసి ఘన వ్యర్థాల నిర్వహణ చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సీఎం చెప్పారని,

విలీన గ్రామాల అంశంపై కోర్టు తీర్పు రాగానే ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఏపీ డ్వాక్రా సభ్యులకు పీఎంఎఫ్ఎంఇ స్త్రీనిధి సరికొత్త పథకం

యూనిట్ వ్యయంతో ఆహార శుద్ధి యూనిట్లను స్త్రీనిధి రుణం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చని, పథకం కింద లభించే క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ అందుతుందని మంత్రి తెలిపారు.ఈ పథకంలో మహిళలు పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్, చిరుధాన్యాలు, పప్పులు, మసాలాలు, పచ్చళ్లు, పిండి పదార్థాలు, స్నాక్స్ వంటి స్థానిక ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చని.. ప్రతి జిల్లాలోని జిల్లా సమాఖ్యలను డీఆర్‌ఓలుగా పరిగణించి, వారి ద్వారా ఆసక్తి, సామర్థ్యం ఉన్న డ్వాక్రా మహిళలను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ఎంపికైన మహిళలకు ముడిసరుకు సేకరణ, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం తరపున కల్పిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు కేవలం రుణం ఇవ్వడమే కాకుండా, వారి వ్యాపారం విజయవంతం అయ్యే వరకు ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ మహిళలు కూడా పారిశ్రామిక వేత్తలుగా తయారు కావడంతో పాటు ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన డ్వాక్రా మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం అభివృద్ధితో పాటు పలువురికి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత

(మొదటి పేజి (తరువాయి)

ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకంగానూ తీర్చిదిద్దాలన్నారు.

**డేటా సెంటర్లకు 3.5 టీఎంసీల నీరు చాలు:**

డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ లో ఆరు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జల ధార- జల హారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు.



రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

# శాసన మండలి, శాసన సభ సమావేశాల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

కొయ్యే మోషేను రాజు, శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చింతకాయల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతిలోని శాసన సభ ప్రాంగణంలో శాసన మండలి, శాసన సభ సమావేశాల నిర్వహణకు సంబంధించి సాధారణ ఏర్పాట్లు, పరిపాలనా అంశాలు, సభ్యులకు అందించాల్సిన సేవలు, శాంతిభద్రతలు, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను సమీక్షించేందుకు సర్వీసెస్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్, సాధారణా పరిపాలనా శాఖ (పొలిటికల్) ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, అదనపు డీజీపీ మధుసూదన రెడ్డితో వారు వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

**పెండింగ్ ప్రశ్నలకు సత్వరమే సమాధానాలు...**

ఈ సందర్భంగా శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేను రాజు, శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చింతకాయల మాట్లాడుతూ సభా సమావేశాల్లో సభ్యులు అడిగే ప్రశ్నలకు నిర్ణీత సమయంలో సమాధానాలు అందించడం అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశమని పేర్కొన్నారు. అయితే కొన్ని ప్రశ్నలకు సమాధానాలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల నుంచి సకాలంలో, స్పష్టంగా, సమగ్రంగా సమాధానాలు అందేలా పటిష్టమైన సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమాధానం ఇవ్వడానికి వీలుకాని ప్రశ్నలు ఏవైనా ఉంటే, అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ సంక్షిప్త సమాధానం అందించాలని సూచించారు.

అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలను సమీక్షించి, వాటిపై తగిన నిర్ణయం తీసుకోవాలని, అవసరమైన చోట చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించి పెండింగ్ జాబితా నుంచి తొలగించే ప్రక్రియను చేపట్టాలని సూచించారు. శాసన మండలి, శాసన సభల గౌరవాన్ని, సభ్యుల హక్కులను దృష్టిలో ఉంచుకుని ప్రశ్నలకు సమాధానాల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## విద్యుత్ దీపాల అలంకరణతో నగరంకు మరింత శోభ

అమరావతి, ఆగస్టు 14: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ప్రతిబింబించేలా సచివాలయంలోని ఐదు భవనాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. అసెంబ్లీ భవనాన్ని సైతం వివిధ రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో భవన సముదాయం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతోంది. అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాల్లోని రహదారులకు ఇరువైపులా, సెంట్రల్ పార్కులో వివిధ రంగులతో కూడిన ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం ప్రాంగణం విద్యుత్ వెలుగులతో శోభాయమానంగా మారి పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది.

# కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 7 రోజులు కరెంట్ లేక రోగులకు తీవ్ర ఇబ్బందులు

### టార్చ్ లైట్ల వెలుతురులో గర్భిణీలు ప్రసవాలు.




ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 11 శేరిలింగంపల్లి.రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల కొరతతో రోగులు సతమతమవుతున్నరని భారత రాష్ట్ర సమితి నాయకులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొం టున్న కష్టాలపై వారు తీవ్రస్థాయిలో స్పందించారు.కొండాపూర్ ఆసుపత్రికి నిత్యం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందలాది మంది నిరుపేద, మధ్యతరగతి రోగులు వైద్యం కోసం వస్తుంటారని, కానీ ఇక్కడ ఏడు రోజులుగా కరెంట్ సౌకర్యం లేదని,టార్చ్ లైట్ వెలుతురులో ప్రసవాలు చేస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు.కనీసం పేపర్లు లేక గర్భిణీల చేతుల మీద బీపీ,షుగర్ లు రాస్తున్నారు,లిఫ్ట్ సౌకర్యం లేక 3 అంతస్తులు ఎక్కి బాలింతలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కొండాపూర్ ఆసుపత్రిని తనిఖీ చేయకపోవడంతో నిర్లక్ష్య వైఖరి డాక్టర్లలో ఇమిడిపోయిందని నాయకులు దుయ్యబట్టారు.( తాగు నీరు వసతులు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగుపరిచి, పేద ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఆందోళనలే: బొబ్బా నవతా రెడ్డి..**

బీఆర్ఎస్ నాయకురాలు,మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ బొబ్బా నవతా రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక ఎం.ఎల్.ఏ కు ఏడు రోజులుగా కరెంట్ లేదు అన్న విషయం తెలియదా అని,ఎం.ఎల్. ఏ కి పేద ప్రజలంటే ఇంత నిర్లక్షమా అని ప్రశ్నించారు.ఎం.ఎల్. ఏ తక్షణమే స్పందించి, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయికి దీటుగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు. సమస్యలు పరిష్కరించని పక్షంలో బీఆర్ఎస్ పక్షాన రోగుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మరబోయిన రవి యాదవ్,మిద్దెల మల్ల రెడ్డి,అల్లఉద్దీన్ పటేల్,మమత,పొట్ట నరేందర్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి,మొదలగు నాయకులు కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగస్టు 14: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా న్యాయ సేవా కమిటీ ఆదేశాల మేరకు మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ హాజరయ్యారు. న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటి, వాటి సంరక్షణ కోసం ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, లోక్ అదాలత్ సభ్యులు, సీనియర్ న్యాయవాది గౌస్ బాషా, శ్రీనివాస్‌రెడ్డి, పలువురు న్యాయవాదులు, కోర్టు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు పి. హరిబాబు, ఎం. పాపిరెడ్డి, మెట్టు రఘురామిరెడ్డి, వై. నాగశంకర్‌రెడ్డి, సత్యనారాయణరాజు, సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన్నలాల్ సాహెబ్, రాజారావు, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో రైతులకు అధిక లాభాలు

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఆగస్టు 14 :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో భారతీయ కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా, కృషి విజ్ఞాన కేంద్రం--గరికపాడు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జి.కొండూరు మండలం వెలగలేరులోని చనమోలు వెంకట్రావు కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి, సహజ పద్ధతుల్లో పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.సేంద్రియ వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అయ్యే ఆహార ఉత్పత్తులకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, రైతులు నాణ్యమైన పంటలను పండించడం ద్వారా మార్కెట్‌లో మెరుగైన ధరలు పొందే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తెలిపారు. రైతుల ఆదాయం పెరగడంతో పాటు, సేంద్రియ ఆహారం అందుబాటులోకి రావడం వల్ల ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రాయితీలు, వ్యవసాయ పరికరాల సబ్సిడీలు తదితర ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతికత, శాస్త్రీయ పద్ధతులపై అవగాహన పెంచుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులు ముందుకు సాగాలని సూచించారు.

రైతులకు నిపుణులు వ్యవసాయ సంబంధిత అంశాలపై సలహాలు, సూచనలు అందించారు. పంటల సాగులో నేల ఆరోగ్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, సేంద్రియ పద్ధతులు, ప్రభుత్వ సబ్సిడీలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల కేటాయింపు

# నిష్పక్షపాతంగా జరగాలి

### అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరగాలి: ఎంఆర్ఓకు వినతి



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 14

కూకట్‌పల్లి మండల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరుతూ సీనియర్ జర్నలిస్టులు మండల రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల కేటాయింపులో అర్హత, సీనియారిటీ, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం పారదర్శకంగా కేటాయింపులు చేపట్టాలని కోరారు. ఏ విధమైన రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


సోమవారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ను కలిసి ఇదే విషయం పై వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.సీనియారిటీ ఆధారంగా పరిశీలిస్తాం: ఎంఆర్ఓ

వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఆర్ఓ అశోక్‌కుమార్ స్పందిస్తూ.. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని తెలిపారు. అర్హత, సీనియారిటీ, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రక్రియను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు.

సీనియర్ జర్నలిస్టులు పాల్గొనడంఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కట్టెల మల్లేష్, సి.హెచ్. రామారావు, మండపాక కళ్యాణ్ చక్రవర్తి, దాదె వెంకట్, ఎం.ఎస్. ఆనంద్‌రావు, అంబటి వెంకట్, జంగాల నాగార్జున, బి. శంకర్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఎంఆర్ఓ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ జర్నలిస్టులు.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్ బంగారం రికవరీ



ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం మండల ప్రతినిధి ఆగస్టు 14

రాజుపాలెం: దొంగతనం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి బంగారాన్ని రికవరీ చేసినట్లు సత్తెనపల్లి డీఎస్పీ ఏం వి కె చైతన్య తెలిపారు. శుక్రవారం రాజుపాలెం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెదనెమలిపురి గ్రామంలో నివాసం ఉంటున్న దిగుమర్తి వెంకట్రావమ్మ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి రాచకొండ శ్రీనివాసరావు ఆమె ఇంటికి వెళ్లి ఆమె చేతికి ఉన్న బంగారు 4 గాజులు,ఉంగరాన్ని1 దొంగిలించారు.నిందితుడు శ్రీనివాసరావు కొండమోడు సెంటర్ లో అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించి,తన వద్ద ఉన్న బంగారాన్ని రికవరీ చేసినట్లు సత్తెనపల్లి డీఎస్పీ చైతన్య వెల్లడించారు. సమావేశంలో రూరల్ సీఐ కిరణ్ , రాజుపాలెం ఎస్ఐ సి హెచ్ మణి కృష్ణ పర్యవేక్షణలో ఈ కేసును చేదించామన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి ఆగస్టు 14:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మౌలిక వసతులు, భోజనశాల, తాగునీటి సదుపాయం, పరిసర పరిశుభ్రత, అడ్మిన్ రికార్డులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో చెక్ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన ఎమ్మెల్యే, వారికి ఎదురవుతున్న బోధనాపరమైన ఇబ్బందులు, హాస్టల్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలపై చర్చించారు.ఉపాధ్యాయుల కొరతను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. భవన నిర్మాణం, తరగతి గదులు, ల్యాబ్‌లు, హాస్టల్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనుల పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించారు. నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కూటమి పార్టీల నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి పాఠశాలలను పరిశీలించడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలతో పాఠశాలల్లో నాణ్యత పెరుగుతుందని అన్నారు.

## రీ సర్వేతో సమగ్ర భూ సమస్యలకు సత్వర పరిష్కారం..!

### మున్సిపల్,రెవిన్యూ రివ్యూలో ఎమ్మెల్యే జూలకంటి



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగస్టు 14 : కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేతో సమగ్ర భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, శాఖలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దారులకు సూచించారు. రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలపై సత్వర పరిష్కార మార్గాలు వెతకాలని కోరారు. రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ వంటి పథకాలపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అరాచకాన్ని పెంచిపోషించిందని ఆరోపించారు. రాష్ట్ర సంపదనలు లూటీ చేసి, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం ఉగ్రవాది జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. వెంటిలేటర్ పై ఉన్న అన్నీ రంగాలను పుంజుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్రమించని పోరాటం చేస్తున్నారని చెప్పారు.

# బియ్యం అక్రమ తరలింపుపై రైస్‌మిల్లర్ పై పీడీ యాక్ట్

**రూ.15.70 కోట్ల విలువైన ప్రభుత్వ బియ్యం దారి మళ్లించినట్లు ఆరోపణలు**




ఐ ఎన్ బి టైమ్స్‌లక్షెట్టిపేట ఆగస్ట్ 14 : ప్రభుత్వానికి అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించి, బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించి ఆర్థిక లాభాలు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్‌మిల్లర్ గంప సంతోష్‌కుమార్‌పై బ్లాక్‌మార్కెటింగ్ నిరోధక,నిత్యావసర వస్తువుల సరఫరా పరిరక్షణ చట్టం--1980లోని సెక్షన్ 3(1),3(2) కింద పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.ఈ ఉత్తర్వులను లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్ లక్షెట్టిపేట సబ్‌జైలులో ఉన్న నిందితుడికి జైలు అధికారుల సమక్షంలో అందజేసి ,అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు.గంప సంతోష్‌కుమార్ దండేపల్లి మండలం లింగాపూర్‌లోని ఎం/ఎస్ రామలక్ష్మణ్ ఇండస్ట్రీస్ రైస్‌మిల్ మేనేజింగ్ పార్ట్‌నర్‌గా ఉన్నారు. ప్రభుత్వంతో కుదుర్చుకున్న కస్టమ్ మిల్లింగ్ ఒప్పందాల ప్రకారం రబీ 2022--23,రబీ 2024--25 సీజన్లలో మొత్తం 9,244.206 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ కోసం పొందారు.

ఈ ధాన్యానికి సంబంధించి ప్రభుత్వానికి 6,286.059 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,833.511 మెట్రిక్ టన్నులు మాత్రమే అందించినట్లు అధికారులు గుర్తించారు.ఇంకా 4,452.548 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ అందించాల్సి ఉందని, దానికి సమానమైన సుమారు 6,170.643 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దారి మళ్లించినట్లు కేసు దర్యాప్తులో తేలిందని తెలిపారు.

ఈ అక్రమాల వల్ల ప్రభుత్వానికి రూ.15.14 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు పేర్కొన్నారు.గత సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బకాయిలను కలుపుకుని మొత్తం నష్టం రూ.15,70,36,726గా నిర్ధారించినట్లు తెలిపారు.

గంప సంతోష్‌కుమార్ పై ప్రభుత్వ ధాన్యం దారి మళ్లింపునకు సంబంధించి 2025, 2026 సంవత్సరాల్లో మరో రెండు కేసులు కూడా నమోదయ్యాయి.అవి దండేపల్లి, హాజీపూర్ పోలీస్‌స్టేషన్లలో నమోదైనట్లు తెలిపారు.ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు. సీఎంఆర్ సరఫరాలో కొరత ఏర్పడితే పేదలు,అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ బియ్యం అందించే వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.గతంలోనూ నిందితుడిపై కేసులు నమోదైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు కొనసాగించారని, సాధారణ క్రిమినల్ చట్టాల కింద తీసుకున్న చర్యలు నిరోధక ప్రభావం చూపలేదని తెలిపారు.ప్రస్తుతం దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడు రిమాండ్‌లో ఉన్నాడని,బెయిల్‌పై విడుదలైతే మళ్లీ ఇదే తరహా అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు నివేదించిన నేపథ్యంలో పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీపీ వెల్లడించారు.

# నేటి నుంచి అందుబాటులోకి మ్యూజికల్ గార్డెన్:కలెక్టర్



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 14:
కాకతీయ మ్యూజికల్ గార్డెను ఆగస్టు 15 నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు కలెక్టర్, కూడా వైస్ చైర్ పర్సన్ చాహత్ వాజ్ పాయ్ తెలిపారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వాకర్లకు, ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందన్నారు. సాయంత్రం 7:30 గంటలకు మల్టీ మీడియా షో నిర్వహిస్తామని తెలిపారు.

# జలమయ సమస్యల నివారణకు హైడ్రా కమిషనర్..

**జోనల్ కమిషనర్ ఉమ్మడి క్షేత్రస్థాయి పరిశీలన...**



ఐ ఎన్ బి. టైమ్స్ శేరిలింగంపల్లి ఆగస్టు 14:
నగరంలో నీటి నిల్వ సమస్యల శాశ్వత పరిష్కారానికి హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ ఐపీఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ గురువారం అధికారులతో కలిసి ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మల్కం చెరువు, ఎలక్షన్ కమిషన్ కార్యాలయం హెచ్‌సీయూ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన వాటర్‌లాగింగ్ పాయింట్లను వారు స్వయంగా పరిశీలించారు.
ఉమ్మడి తనిఖీల్లో శేరిలింగంపల్లి జోన్ డెప్యూటీ కమిషనర్, హైడ్రా ఉన్నతాధికారులు. శేరిలింగంపల్లి సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

తనిఖీల్లో ప్రధానాంశాలు:

డ్రైనేజీ వ్యవస్థ సమీక్ష: వరద నీటి కాలువలు (స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్), ప్రస్తుత డ్రైనేజీ ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. నీటి ప్రవాహ సరళీకరణ: వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోకుండా,సులువుగా ముందుకు సాగేలా చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించారు. సమన్వయ ఆదేశాలు: వర్షాల సమయంలో వాహనదారులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హైడ్రా ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్లు ఆదేశించారు. తక్షణ నివారణ చర్యలు: గుర్తించిన సమస్యలకు తక్షణమే తాత్కాలిక శాశ్వత పరిష్కారాలు చూపి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీతో కంచికచర్లలో దేశభక్తి వెల్లువ

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**






ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీతో కంచికచర్ల పట్టణం దేశభక్తి నినాదాలతో మారుమోగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సారథ్యంలో విద్యార్థులు, జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కంచికచర్ల పట్టణ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బంక్ సెంటర్ వరకు సాగిన ఈ భారీ ర్యాలీలో తంగిరాల సౌమ్య స్వయంగా పాల్గొని విద్యార్థులు, కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ర్యాలీ ఆద్యంతం వందేమాతరం, భారత్ మాతాకీ జై, స్వతంత్ర భారత్ మాతాకీ జై వంటి దేశభక్తి నినాదాలతో కంచికచర్ల పట్టణం హోరెత్తింది.అనంతరం బంక్ సెంటర్‌లో నిర్వహించిన మానవహారంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని జాతీయ సమైక్యత, దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను,స్మరించుకున్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.దేశభక్తి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో భాగంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ కూటమి శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని, జాతీయ జెండా ప్రతి భారతీయుడి గుండెల్లో గర్వానికి ప్రతీకగా నిలవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కంచికచర్లలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఆచంట సునీత, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని

# డి మార్ట్ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు..




ఐ ఎన్ బి టైమ్స్ శేరిలింగంపల్లి ఆగస్టు 14:మియాపూర్ పోలీసుల అవగాహన కల్పించారు.మియాపూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో భాగంగా డి మార్ట్, మియాపూర్‌లో సైబర్ కమ్యూనిటీ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది డిమార్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు. వారికి ఆన్‌లైన్ ఫైనాన్షియల్ ఫ్రాడ్స్, యూపీఐ. క్యూఆర్ కోడ్ మోసాలు, ఫిషింగ్ ఫేక్ లింక్స్, ఏపీకే.కేవైసీ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్/ట్రేడింగ్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్, ఫేక్ కస్టమర్ కేర్, జాబ్/లోన్ ఫ్రాడ్స్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, సెక్స్టార్షన్.సెక్స్టింగ్, సోషల్ మీడియా,వాట్సాప్ మోసాలు, ఐడెంటిటీ థెఫ్ట్ తదితర సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.
అలాగే ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ మరియు వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, యాప్‌లు మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు.
సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని మియాపూర్ పోలీసులు సూచించారు

# ప్రింటింగ్. కంప్యూటర్ లకు పరిశ్రమల సహకారం ఎక్కడుంది..?



ఐ ఎన్ బి టైమ్స్ శేరిలింగంపల్లి. ఆగస్టు14:జిల్లాల పరిశ్రమల కేంద్రాలు నిరుద్యోగ యువత కోసం ట్రైజం శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే జిల్లా పరిశ్రమల కేంద్రాల పత్త కనుమరుగు అయిందని నిరుద్యోగ యువత ఆందోళన వ్యక్తం చేస్తుంది. 1994లో జిల్లా పరిశ్రమల కేంద్రాలు మీడియా రంగానికి వివిధ పథకాల కింద సహకరించేది. వాటిలో కంప్యూటర్లు. ప్రింటింగ్ మిషన్. పేపర్ దినపత్రికలో ఏర్పాటు చేసుకోవడానికి నిరుద్యోగ యువతకు జిల్లా పరిశ్రమ కేంద్రాలు పథకాలు అందించాయి. ప్రస్తుతం తెలంగాణ 33 జిల్లాలలో పరిశ్రమల కేంద్రాలు నిరుద్యోగ యువతకు అందుబాటులో లేకుండా పోయాయి. పదవ తరగతి పాసైన నిరుద్యోగులకు ట్రైజం శిక్షణ మూడు నెలల పాటు ఇచ్చి ఇలాంటి ఉపాధ్యాయులు కల్పించేది. యువతను కాపాడేందుకు ప్రింటింగ్ మిషన్లు. కుట్టు మిషన్లు. కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు. కిరాణా షాపులో. మైక్ సెట్ . కిరాయి సైకిళ్లు. బార్ బార్ షాపులు. కనీసం 300 పథకాలు అందించేది. ప్రస్తుతం ఈ కేంద్రాలు యువతకు అందుబాటులో లేకుండా కనుమరుగు కావడంతో ఆందోళన వ్యక్తం చేస్తుంది.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ రావు**



లక్షెట్టిపేట, ఆగస్టు 14,( ఐ ఎన్ బి టైమ్స్ )
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలు ఎగురవేసి, దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు ఎన్.వి. రఘునాథ్ రావు పిలుపునిచ్చారు. ‘హర్ ఘర్ తిరంగా’ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు.జాతీయ పండుగను కోలాహల వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు. 2047 నాటికి భారత్‌ను ‘వికసిత్ భారత్’గా తీర్చిదిద్ది, ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా చూడాలనేదే ప్రధాని మోడీ ఆకాంక్ష అని, ఈ లక్ష్యసాధనలో యువత పెద్దఎత్తున భాగస్వామ్యులు కావాలని ఆయన ఆకాంక్షించారు.
విద్యార్థుల భారీ ర్యాలీఈ కార్యక్రమంలో భాగంగా లక్షెట్టిపేట పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని, దేశభక్తి నినాదాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వీరమల్ల హరి గోపాలరావు, జిల్లా కోశాధికారి రమేష్ చందు జైన్, బుద్ధ సిద్ధార్థ, గుండ ప్రభాకర్, వేముల మధు, ముస్కాశీ గంగను, తగరపు గంగన్న, కోమాకుల రవి, సామ వెంకటరమణ, రాజ గురువయ్య, బొక్కెనపల్లి సతీష్, మంద రాజేందర్, మండల ఉపాధ్యక్షులు సిరిమండ వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తగరపు గంగన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు సారం వినోద్, లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ సురమల్ల సౌజన్య,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తోగేటి పద్మ, మండల నాయకులు సంఘ లచ్చన్న, కాంద్రపు వంశీ, కోన చంద్రశేఖర్, బొక్కనపెల్లి లచ్చన్న, గొల్ల మధుకర్, తదితరులు పాల్గొన్నారు.